**11-01-2017** **ఓంశాంతి** **మధువనం**

# నిమిత్త టీచర్లు మరియు సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతిపత్రము

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి స్నేహీలు, సదా పరమాత్మ ప్రేమలో లవలీనులు, హృదయాభిరాముని హృదయములో ఉండే హృదయ సింహాసనాధికారులందరూ, విశ్వ కళ్యాణ సేవలో ఉపస్థితులైన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని సర్వ బ్రాహ్మణ కులభూషణ సోదరీ సోదరులు ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర ప్రియస్మృతులు స్వీకరించండి.

సమాచారమేమనగా – ఈ తపస్యా మాసములో నలువైపుల చాలా మంచి తపస్య అల నడుస్తూ ఉంది. అందరూ యోగభట్టీలను చేస్తున్నారు. మధురమైన బాబా కూడా ఈ నూతన సంవత్సరము కోసం మనందరికీ చాలా మంచి హోమ్‌వర్క్‌ను ఇచ్చేసారు. బాబా ఇలా అంటారు, పిల్లలూ – ఇప్పుడు సంకల్పాల ప్రవాహాన్ని ఆపి ఏకరస స్థితి అనే ఆసనముపై కూర్చుని అతీంద్రియ సుఖమయ జీవితాన్ని అనుభవం చెయ్యండి. వాయుమండలము ఎలా ఉన్నా, విషయాలు ఎలా ఉన్నా పిల్లలైన మీ అభ్యాసము ఎలా ఉండాలంటే ఒక్క క్షణ కాలములో ఏ స్థితిలో స్థితులవ్వాలనుకుంటే ఆ స్థితిలో స్థితులైపోండి. మరి చెప్పండి, ఈ ప్రాక్టీసే నడుస్తూ ఉంది కదా. ఈ వరదానీ మాసములో చాలా మంచి తపస్య చేసి మళ్ళీ ఫిబ్రవరి మాసములో ప్రియమైన శివ భోళానాథుని జయంతిని చాలా బాగా అట్టహాసంగా జరుపుకోవాలి. మధురమైన బాబా అవతరించి ఇది 80వ సంవత్సరము. వెనుకటి ఈ 80 సంవత్సరములలో దేశ విదేశములలో మూలమూలలలో ఎంతటి అనంతమైన సేవలు జరిగాయి! మధురమైన బాబా అద్భుతము ఇదంతా, వారు నిరాకారుని నుండి సాకారులు, మరల అవ్యక్త రూపముతో ఎంతటి ప్రేమను మరియు పాలనను ఇస్తున్నారు! మరి ఈ సంవత్సరము మనమందరమూ కలిసి మన అతీంద్రియ సుఖమయ జీవితము ద్వారా విశ్వములోని మూలమూలలో బాబాను ప్రత్యక్షము చేసే సేవలను చాలా బాగా అట్టహాసంగా చేస్తాము.

నేనైతే ఇలా చెప్తాను, బాబా – మీరు మమ్మల్ని ప్రపంచానికి అతీతంగా మరియు మీకు ప్రియమైనవారిగా తయారుచేసారు. దీనివలన ఎంతటి సుఖాన్ని పొందాము! ఇప్పుడు నాకు ఇదే భావన ఉంది, ఇటువంటి సుఖము అందరికీ లభించాలి, అందరూ తమ ముక్తి-జీవన్ముక్తి యొక్క జన్మసిద్ధ అధికారమును బాబా నుండి తీసుకోవాలి. మనందరమూ ఒక్కరి పేరు ద్వారా ఎకానమీతో నడవాలి. వారు నడిపిస్తున్నారు, మనము నడుస్తున్నాము. ఎవరు చేస్తున్నారు, ఎవరు చేయిస్తున్నారు అన్నది లోకులకు తెలియదు. చేయించేవారు చేయిస్తున్నారు, చేసేవారు చేసుకుంటూ తమ సంపాదనను జమ చేసుకుంటున్నారు. ప్రతి ఒక్కరూ సింపుల్‌గా ఉంటూ శ్యాంపుల్‌గా అయ్యారు. సాకార బాబా యొక్క చివరి మాటలు – పిల్లలూ, నిరాకారీ, నిర్వికారీ, నిరంహంకారులై ఉండాలి. కనుక ఈ మూడు విషయాలు మనందరి జీవితములో ఉండాలి. ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి కనుక నిరాకారీ స్థితిలో ఉండాలి. సంగమయుగములో బి.కె.లు కూడా సత్యమైన మంచి క్వాలిటీవారుగా అయ్యి సంపూర్ణ పావనంగా అవ్వాలి. ఎవరిపైనా మనకు అసూయ ఉండకూడదు, వీరు తయారయ్యారు, నేను తయారవ్వలేదు, ఇలా అనుకోవటము కూడా అభిమానము కనుక మన నుండి ఎప్పుడు కూడా అభిమానము యొక్క అంశము కూడా కనిపించకూడదు అన్నదానిని పరిశీలించుకోవాలి. తండ్రి, శిక్షకుడు, సద్గురువుల రూపములో బాబా నుండి ఏదైతే పొందామో అది పనికొస్తుంది కనుక వీరు కూడా బాబాకు అర్హులైన సంతానంగా అవ్వాలి అని మనసు అంటుంది. అర్హులు అనగా లైట్‌గా ఉండాలి, మైట్ ఆకర్షించాలి. ఈజీ, లైట్‌గా ఉండటం ద్వారా ఎటువంటి భారము ఉండదు, సేవా భారము కూడా లేదు. భాగ్యము. బాబా సంతోషమనే ఔషధాన్ని తినిపించారు కనుక మనము ఎప్పుడూ చింతించము. ఎవరైతే చింత నుండి ముక్తులో, సదా హర్షితముఖులో వారే సదా అదృష్టవంతులు.

నా మధురమైన అక్కయ్యలూ, అన్నయ్యలూ చెప్పండి, ఇటువంటి ప్రాక్టికల్ జీవితము అనుభవమవుతుంది కదా. మన మనసులో బాబా ఉన్నారు, మనము బాబా మనసులో ఉన్నాము కనుక బుద్ధిలో మరే విషయమూ లేదు. ఇది కూడా ఎంత పెద్ద భాగ్యము, దేహము, దేహ సంబంధాలలో ఆగిపోము, ఇరుక్కోము. ఎప్పుడూ ఏ విషయములోనూ తికమకపడం కూడా. మీరందరు కూడా ఇలా అయిపోవాలన్నదే మా భావన.

అచ్ఛా – అందరికీ రాబోయే 80వ త్రిమూర్తి శివజయంతికి ముందుగానే చాలా చాలా అభినందనలు.

ఈశ్వరీయ సేవలో
బి.కె. జానకిదాది.

## అవ్యక్త ప్రేరణలు

## “నడవడిక మరియు ముఖము ద్వారా సేవ చెయ్యండి”

1. బాప్‌దాదాను ప్రత్యక్షము చేసేందుకు మీ నడవడిక మరియు ముఖము ద్వారా ఈశ్వరీయ నషా మరియు నారాయణీ నషా కనిపించాలి. ముఖమే మీ పరిచయమును ఇవ్వాలి. ఎవరినైనా కలిసేందుకు వెళ్ళినప్పుడు పరిచయమును ఇచ్చేందుకు మీ కార్డ్‌ను ఇస్తారు, అదేవిధంగా మీ ముఖము పరిచయము(విజిటింగ్) కార్డ్ పని చెయ్యాలి, అప్పుడు ప్రత్యక్షత జరుగుతుంది. సత్యమైన సేవాధారులకు వేరే సేవ ఏదీ దొరకకపోయినాగానీ వారు తమ ముఖము ద్వారా, నడవడిక ద్వారా సేవ చేస్తూ ఉంటారు. వారి ముఖము బాబాను సాక్షాత్కరింపచేస్తుంది, నడవడిక బాబా స్మృతిని తెప్పిస్తుంది, ఇదే నంబర్‌వన్ సేవ.

2. నేటి ఈ ప్రపంచములో నలుమూలలా దుఃఖము మరియు అశాంతులతో కూడిన మేఘాలు వ్యాపించి ఉన్నాయి, ఇటువంటి వాయుమండలములో మీ ముఖము సదా సంతోషంగా ఉన్నట్లయితే స్వతహాగానే అందరికీ మిమ్మల్ని కలవాలన్న ఉత్కంఠత ఉంటుంది. చాలా పెద్ద తుఫాను వచ్చినప్పుడుగానీ లేక పెద్ద వర్షము పడినా ఆ సమయములో మనుష్యులు తుఫాను, వర్షము నుండి ఎక్కడైతే రక్షణ కనిపిస్తుందో అక్కడకు అనుకోకుండానే పరిగెత్తుతారు. అలాగే వర్తమాన సమయములో నలుమూలలా దుఃఖము, అశాంతులతో కూడిన మేఘాలు గర్జిస్తున్నాయి. ఇటువంటి సమయములో రక్షణ సాధనాల కోసం మీవైపుకు ఆకర్షితులవుతారు.

3. బ్రాహ్మణ పిల్లలైన మీరు చాలా చాలా రాయల్‌గా ఉండేటటువంటివారు. మీ ముఖము మరియు నడవడిక రెండూ సత్యతతో కూడిన సభ్యతను అనుభవము చేయించాలి. మామూలుగా కూడా రాయల్ ఆత్మలను సత్యతా దేవి అని అంటారు. వారి మాట్లాడటము, చూడటము, నడవటము, తినటము, త్రాగటము, లేవడము, కూర్చోవటము, ప్రతి కర్మలో సభ్యతతో కూడిన సత్యత స్వతహాగానే కనిపిస్తుంది. నేనైతే సత్యాన్ని నిరూపిస్తున్నాను కానీ అందులో సభ్యత లేనే లేకపోవటము, ఇలా ఉండకూడదు. ఇది సరైనది కాదు.

4. ఆత్మిక రాయల్టీ యొక్క పునాది సంపూర్ణ పవిత్రత. కనుక మిమ్మల్ని మీరు ఇలా ప్రశ్నించుకోండి – ఆత్మిక రాయల్టీ యొక్క మీ రూపము మరియు చరిత్ర ద్వారా ప్రతి ఒక్కరికీ అనుభవమవుతుందా? నా ముఖముపై, నడవడికలో ఆ ఆత్మిక రాయల్టీ కనిపిస్తుందా లేక సాధారణ నడవడిక మరియు సాధారణ ముఖము కనిపిస్తున్నాయా అని జ్ఞానమనే దర్పణములో మిమ్మల్ని మీరు ఇలా చూసుకోండి.

5. మీ ఈ ముఖమును ఎల్లప్పుడూ హర్షితంగా ఉంచుకోవటము – ఇది సంగమయుగములోని అన్నింటికన్నా పెద్ద కానుక. ముఖముపై ఎప్పుడూ కూడా అలజడి రేఖలు ఉండకూడదు. పౌర్ణమినాటి చంద్రుడు ఎంత సుందరంగా అనిపిస్తాడో అలా మీ ముఖము ఎల్లప్పుడూ హర్షితంగా ఉండాలి. మీ ముఖము ఎలా మెరుస్తూ ఉండాలంటే ఇతరులు కూడా మీ ముఖములో వారి రూపాన్ని చూడగలగాలి. ముఖము దర్పణంలా అయిపోవాలి.

6. బ్రాహ్మణ పరివారములో మొదటి నంబర్ కల్చర్ – “సభ్యత”. కనుక ప్రతి ఒక్కరి ముఖము మరియు నడవడికలో ఈ బ్రాహ్మణ కల్చర్ ప్రత్యక్షమవ్వాలి. బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ నవ్వుతూ ప్రతి ఒక్కరి సంపర్కములోకి రావాలి. ఎవరు ఎలా ఉన్నాగానీ మీరు మీ ఈ కల్చర్‌ను ఎప్పుడూ వదలకూడదు.

7. నిశ్చయమనే పునాది దృఢంగా ఉన్నట్లయితే సహజ యోగి, నిర్మల స్వభావము, శుభ భావనతో కూడిన వృత్తి మరియు ఆత్మిక దృష్టి కలిగినవారుగా ఉంటారు. ముఖము మరియు నడవడిక ద్వారా ప్రతి సమయము సరళతతో కూడిన మెరుపు అనుభవమవుతూ ఉంటుంది.

8. నిర్మాణచిత్త ఆత్మలు కారణము మరియు సమస్యను పాజిటివ్ సమాధానముగా చేసేస్తారు. వారి ముఖముపై ఎప్పుడూ బలహీనత, కోమలతకు చెందిన గుర్తులు ఉండవు కనుక నిర్మాణులుగా అవ్వండి, కోమలులుగా అవ్వవద్దు, వారిని కోమలులు అని అంటారు. నీరు పోసారు కానీ అవి కారిపోవటము లేక వాడిపోవటము, ఇలా కాదు.

9. ఎల్లప్పుడూ పరమాత్మ హృదయ సింహాసనాధికారులుగా ఉన్నట్లయితే నిశ్చింతపుర చక్రవర్తులుగా ఉంటారు. మనసులో కూడా ఎటువంటి భారము ఉండకూడదు. నడవడిక మరియు ముఖములో అలసట గుర్తులు ఉండకూడదు, సదా డబల్ లైట్‌గా ఉండండి. సదా సుపుత్రులు, ఆజ్ఞాకారులుగా అయ్యి పరమాత్మ హృదయ సింహాసనానికి అధికారులుగా అయినట్లయితే నడవడిక మరియు ముఖము స్వతహాగానే సేవ చేస్తాయి.

10. బ్రహ్మాబాబా తన పిల్లలు ప్రతి ఒక్కరి ముఖముపై, ఒకటేమో, సదా ఆత్మికతతో కూడిన మందహాసమును చూడాలనుకుంటారు మరియు రెండవది, నోటి నుండి ఎల్లప్పుడూ మధురమైన మాటలను వినాలనుకుంటారు. మధురత లేకుండా ఒక్క మాట కూడా ఉండకూడదు. ముఖముపై ఆత్మికత ఉండాలి, మాటలలో మధురత ఉండాలి మరియు మనసు-బుద్ధిలో సదా శుభ భావన, దయాభావన, దాతాతనపు భావన ఉండాలి. ప్రతి అడుగులో ఫాలో ఫాదర్‌గా ఉండాలి, పాలనకు రిటర్న్‌ను ఇలా ఇవ్వండి.

11. సదా మీ ముఖము మరియు నడవడిక ద్వారా ఇతరులకు కూడా ఉల్లాసమును ఇస్తూ ఉండండి. మీ నడవడిక ఎలా ఉండాలంటే మిమ్మల్ని ఎవరు చూసినా కూడా, వీరు ఎప్పుడూ ఉల్లాస ఉత్సాహాలలో ఎలా ఉంటారు? అని అనుకోవాలి. ఉల్లాస-ఉత్సాహాలే రెక్కలు. ఒకవేళ రెక్కలు బలహీనంగా ఉన్నట్లయితే ఎగరలేరు.

12. బ్రహ్మాబాబా ముఖము మరియు గుణాలతో కూడిన పర్సనాలిటీ ఉండేది, కనుకనే మీరందరూ ఆకర్షితులయ్యారు, అలా ఫాలో ఫాదర్ చెయ్యండి. సర్వ ప్రాప్తుల లిస్ట్‌ను బుద్ధిలో ఇమర్జ్ చేసుకున్నట్లయితే ముఖము మరియు నడవడికలో ప్రసన్నతకు చెందిన పర్సనాలిటీ కనిపిస్తుంది మరియు ఆ పర్సనాలిటీ ప్రతి ఒక్కరినీ ఆకర్షిస్తుంది.

13. పైకి చూడటానికి మీరందరూ సాధారణ పర్సనాలిటీ కలిగినవారుగా అనిపించినాగానీ ఆత్మిక పర్సనాలిటీలో అందరికంటే నంబర్‌వన్‌లు. మీ ముఖములో, నడవడికలో పవిత్రతతో కూడిన పర్సనాలిటీ ఉంది. ఎంతెంత ప్యూర్‌గా ఉంటారో అంతగానే వారి పర్సనాలిటీ కేవలము కనిపించటమే కాకుండా అది అనుభవమవుతుంది మరియు ఆ పర్సనాలిటీనే సేవ చేస్తుంది.

14. బ్రాహ్మణ జీవితములో ఏ బ్రాహ్మణ ఆత్మలో సంతుష్టత యొక్క మహానత ఉంటుందో వారి ముఖములో కూడా సంతుష్టత మరియు శ్రేష్ఠ స్థితి యొక్క పొజిషన్‌కు చెందిన పర్సనాలిటీ కనిపిస్తుంది. వారి ముఖము మరియు నడవడికలో సంతుష్టత యొక్క పర్సనాలిటీ కనిపిస్తుంది. వారి చిత్తము సదా ప్రసన్నంగా ఉంటుంది. మనసు-బుద్ధి సదా విశ్రామంగా, సుఖశాంతుల స్థితిలో ఉంటుంది, ఎప్పుడూ అవిశ్రాంతులుగా ఉండరు. వారు ప్రతి మాట మరియు కర్మ ద్వారా, దృష్టి మరియు వృత్తి ద్వారా ఆత్మిక పర్సనాలిటీ మరియు రాయల్టీను అనుభవము చేయిస్తారు.

15. బ్రహ్మాబాబా సాధారణ తనువులో ఉన్నా కూడా పురుషోత్తమముగా అనుభవముండేది. అందరూ చూసారు లేక విన్నారు. ఇప్పుడు అవ్యక్త రూపములో కూడా సాధారణతలో పురుషోత్తమము యొక్క మెరుపు చూస్తారు. అలా ఫాలో ఫాదర్. కార్యము సాధారణమైనదైనప్పటికీ స్థితి మహాన్‌గా ఉండాలి. ముఖముపై శ్రేష్ఠ జీవితము యొక్క ప్రభావము ఉండాలి. ప్రతి నడవడికలో బాబా యొక్క అనుభవము ఉండాలి – వీరినే బ్రహ్మాచారి అని అంటారు.

16. ఎదురుగా మండే మంటలా ఎవరు ఎలా ఉన్నా కానీ, చాలా వేడి బుద్ధి ఉన్నా కానీ మీ ముఖము ఎంతటి ప్రసన్నతతో నిండిపోవాలంటే మీ వైబ్రేషన్‌ల నీడలో వారు కూడా శీతలమైపోవాలి, ఇందుకోసం ఇతరుల బలహీనతను చూస్తూ-వింటూ దాని ప్రభావములోకి రాకండి. వాటి వర్ణన కూడా చెయ్యకండి. వినండి, సహించండి మరియు ఇముడ్చుకోండి.